మేడిగడ్డ బరాజ్ సేఫ్!

ఉత్తమ్.. అవినీతిపై సమాధానమేది?

- ఆధారాలతో బయటపెట్టినా స్పందించరేం :బీజేఎల్పీ నేత ఏలేటి
- సీఎం రేవంత్‌కు బహిరంగలేఖ

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న అవినీతిపై ఆధారాలతో సహా బయటపెడుతున్నా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మంత్రి తప్పించుకు తిరుగుతూనే తనపై కేసు పెట్టించారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డికి 18 ప్రశ్నలతో లేఖ రాశారు. మిల్లర్లు బియ్యం ఇవ్వకుండా మోసం చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని ఆ లేఖలో ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి రూ.22 వేల కోట్ల బకాయిలు ఎందుకు వసూలు చేయడం లేదని, లోపాయికారి ఒప్పందం ఏమిటని నిలదీశారు. జనవరి 25న జీవో రిలీజ్ చేసి, అదేరోజు కమిటీ వేసి, గైడ్‌లైన్స్ ప్రిపేర్ చేసి, అదేరోజు టెండర్ ప్రాసెస్ చేశారని, ఒక్కరోజులోనే అంత హడావుడిగా ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. మే15 వరకు సీఎంఆర్ రైస్ కొంటామని కేంద్రం చెప్పినా టెండర్ ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. టెండర్‌లో రేటు ఫైనల్ చేశాక జలసౌధలో బిడ్డర్లు, కాంట్రాక్టర్లను పిలిపించి మంత్రి, కమిషనర్ చేపట్టిన చీకటి ఒప్పందం నిజం కాదా? అని ప్రశ్నించారు. రూ.2007ను రూ. 2,223కు పెంచి నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో బిడ్డర్ దగ్గర నుంచి రైస్ మిల్లర్లు కొనుగోలు చేసినట్లు రాయించుకున్నది వాస్తవం కాదా? అదనంగా రూ.216 రాయించడం వల్ల 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి అదనంగా రూ.800 కోట్లు వసూ లు కానున్నాయని, ఆ డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్ల నుందో మంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు.

దుబాయ్‌లో డాక్టరేట్ అందుకొంటున్న బీఆర్ఎస్ కార్యదర్శి గ్యాదరి బాలమల్లు

బాలమల్లుకు గ్లోరీ ఇంటర్నేషనల్ వర్సిటీ డాక్టరేట్

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ కార్యదర్శి గ్యాదరి బాలమల్లుకు గ్లోరీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అమెరికాకు చెందిన ఈ యూనివర్సిటీ ఇటీవల దుబాయ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో బాలమల్లు సామాజిక రంగంలో అందిస్తున్న సేవలకు గానూ డాక్టరేట్‌ను అందించింది. సిద్దిపేటకు చెందిన బాలమల్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఐఐసీ చైర్మన్‌గా మూడు టర్మ్‌లు సేవలందించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు నమ్మిన బంటుగా గుర్తింపు పొందారు.

చార్‌ధామ్ యాత్రకు ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

హైదరాబాద్, మే 25(నమస్తే తెలంగాణ): ఈ ఏడాది చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు తప్పనిసరిగా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాధా రాటురి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోని భక్తులను నిర్ణీత చెక్ పాయింట్ వద్ద నిలిపివేస్తారని స్పష్టంచేశారు. టూర్ ఆపరేటర్లు, ఏజెంట్లు తమ క్లయింట్లు ప్రయాణాన్ని ప్రారంభించే ముందు అవసరమైన రిజిస్ట్రేషన్ పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు.

'గ్రూప్ -1 పరీక్ష వాయిదా వేయాలి'

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు చటారి దశరథం, బొల్లు నాగరాజు శనివారం సీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రోజు నాలుగు లక్షలకు పైగా గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

'నోటాను కల్పిత అభ్యర్థిగా గుర్తించండి'

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ) : నోటాను కల్పిత అభ్యర్థిగా గుర్తించాలని కోరుతూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్య పార్లమెంట్ ఎన్నిక కోసం గుజరాత్‌లో ఒక అభ్యర్థి లాభపడేలా ఎన్నికల బరిలో దిగిన మిగిలిన అభ్యర్థులు నామినేషన్ విత్‌డ్రా చేసుకోవడం, ఒక అభ్యర్థి నామినేషన్ తిరస్కరించిన నేపథ్యంలో బరిలో ఉన్న అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించారన్నారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఈ విధంగానే జరిగిందని గుర్తు చేశారు. ఈ విషయంలో నోటాను కల్పిత అభ్యర్థిగా గుర్తించి ఏకగ్రీవ ఎన్నికను ఆపాలని సుప్రీమ్ కోర్టులో కేసు నడుస్తున్నదని తెలిపారు. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా రాష్ట్ర ఎన్నికల సంఘాలు నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రకటించాయని తెలిపారు.

విద్యాక్యాలెండర్‌ను సమీక్షించాలి: టీఎస్టీయూ

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యాశాఖ జారీచేసిన అకడమిక్ క్యాలెండర్‌లో మార్పులు చేయాలని తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ (టీఎస్టీయూ) డిమాండ్‌చేసింది. పండుగలకు ఇచ్చే సెలవుల్లో శాస్త్రీయత లోపించిందని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్లా, చందూరి రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. తొలి ఏకాదశి పండుగకు సెలవు, దీపావళికి రెండురోజులు, శివరాత్రి మరుసటిరోజు సెలవు ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి కల్పించుకుని, విద్యాక్యాలెండర్‌లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

జూన్ 1 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ మూల్యాంకనం

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం జూన్ 1 నుంచి ప్రారంభంకానుంది. మొత్తం మూడు విడతల్లో ప్రక్రియను చేపట్టనుండగా, జూన్ 3నుంచి రెండో విడత, జూన్ 5 నుంచి మూడో విడత మూల్యాంకనాన్ని చేపడతారు. పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. శనివారం నిర్వహించిన ఫస్టియర్ పరీక్షలో 9, సెకండియర్‌లో 3 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి.

'తీన్మార్ మల్లన్నపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి'

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవితోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. తీన్మార్ మల్లన్నను పల్లీ బఠానీ అన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు చెప్పారు. ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేటీఆర్‌పై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గాంధీభవన్‌లో మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జూన్ 2న రాష్ట్రానికి వస్తున్నట్టు తెలిపారు. పార్టీ తరపున ఆమెను సన్మానించనున్నట్టు చెప్పారు.

నల్లగొండ కలెక్టర్ పేరిట నకిలీ ఫేస్‌బుక్

నీలగిరి, మే 25 : గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ కలెక్టర్ దాసరి హరిచందన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా తెరిచి ఫ్రెండ్లీ రిక్వెస్ట్ పంపిస్తూ చాటింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కలెక్టర్ శనివారం ఎస్పీ చందనాదీప్తికి ఫిర్యాదు చేశారు. తన పేరుపై నకిలీ ఫేస్‌బుక్ ఖాతా తెరిచి ఫ్రెండ్స్ రిక్వెస్ట్‌లు పంపిస్తూ చాటింగ్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. బాధ్యులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

'ఆ వైద్యులను వెంటనే బదిలీ చేయండి'

హైదరాబాద్, మే25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని బోధనా వైద్యశాలల్లో ఒకే చోట 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న వైద్యులను వెంటనే బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కోఠిలోని డీఎంఈ కార్యాలయంలో డీఎంఈని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.

కాలు విరిగినా.. కాఠిన్యం!

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : అధికారుల కాఠిన్యం, ఉదాసీనతతో కాలు, చేయి విరిగిన విద్యార్థిని ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. సహాయం చేయండని మొత్తుకొన్నా అధికారులు కరుణించలేదు. వివరాల్లోకెళ్తే.. దిశ అనే విద్యార్థి గత మార్చిలో రోడ్డు ప్రమాదానికి గురైంది. కాలు, చెయ్యి విరగడంతో అప్పట్లో రెగ్యులర్ పరీక్షలకు హాజరుకాలేకపోయింది. కాస్త ఆరోగ్యం కుదుటపడగా తాజాగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు రాసేందుకు సిద్ధపడింది. అమెకు హైదరాబాద్ అల్వాల్‌లోని విజ్ఞానభారతి జూనియర్ కాలేజీలో పరీక్షాకేంద్రాన్ని కేటాయించారు. వీల్‌చైర్‌లో దిశను తీసుకొని పరీక్షాకేంద్రానికి వచ్చిన తల్లిదండ్రులు అవాక్కయ్యారు. లిఫ్ట్‌లేకపోవడం, రెండో అంతస్తులో పరీక్షాకేంద్రాన్ని కేటాయించడంతో అక్కడున్న అధికారులను వేడుకొన్నారు. దీంతో దిశను స్ట్రెచర్‌పై పరీక్షా హాల్‌లోకి తీసుకెళ్లాల్సి వచ్చింది. దిశ దుస్థితిని ఆమె తల్లి బంబినరాజు నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు ఆమెకు శనివారం బొల్లారంలోని సెయింట్ ఆన్స్ జూనియర్ కాలేజీలో పరీక్షాకేంద్రాన్ని కేటాయించారు. తాను సహాయకురాలి సాయంతో ప్రస్తుతం పరీక్షలు రాస్తున్నట్టు దిశ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి...

ఇంజినీరింగ్ అధికారులు గతంలోనే చర్యలు చేపట్టారు. అన్వేషణ ప్రక్రియను నిర్మాణ ఏజెన్సీ సంస్థ అయిన ఎల్‌అండ్‌టీనే చేపట్టింది. అదేవిధంగా ఐఐటీ రూర్కి సంస్థ కూడా అధ్యయనం చేసింది. ముందుగా కుంగుబాటునకు గురైన ఏడో బ్లాక్ వద్ద ఈఆర్టీ చేసింది. విద్యుత్ నిరోధకత ఆధారంగా చేసే భూగర్భ పరీక్ష ఇది. విద్యుత్ ప్రవాహమనేది అన్నింట్లోనూ ఒకే విధంగా ఉండదు. ఇసుకలో ఒకలా, నీటిలో ఒకలా, ఒక్కో లోహంలో ఒక్కో వేగంతో విద్యుత్ ప్రవాహం ఉంటుంది. కొన్ని మూలకాల నుంచి విద్యుత్ అసలే ప్రవహించదు. ఇలా విద్యుత్ ప్రవాహాన్ని బట్టి భూగర్భంలో ఎలాంటి పదార్థమున్నదో తెలుసుకోవచ్చు. అదే పద్ధతిని అనుసరించి బరాజ్ ఫౌండేషన్‌ను అధికారులు పరీక్షించారు. తర్వాత భూగర్భ భౌతిక స్థితిని తెలుసుకునేందుకు జీపీఆర్ నిర్వహించారు. భూగర్భంలో వివిధ మట్టి పొరలు, పదార్థాల లక్షణాలు, సంభవించిన మార్పులు, పగుళ్లు, శూన్యాలను తెలుసుకునేందుకు ఈ టెస్ట్ చేస్తారు. ఏడో బ్లాక్‌లో ఈ రెండు పరీక్షలు పూర్తి చేసి, ఆరో బ్లాక్‌లోనూ నిర్వహించారు. తర్వాత బరాజ్‌లోని అన్ని బ్లాకుల్లోనూ టెస్టులు చేశాక ఏడో బ్లాక్ మినహా అన్నీ భద్రంగానే ఉన్నాయని తేలింది. ఏడో బ్లాక్‌లోనూ 20వ పిల్లర్ రాఫ్ట్ కింద మినహా మరేచోటా సాంకేతిక లోపాలు లేవని నివేదించింది.

ఏడో బ్లాక్ పునాది కింద బొయ్యారం

ఏడో బ్లాక్ పునాది కింద 1000 క్యూబిక్ మీటర్ల బొయ్యారాన్ని గుర్తించినట్లు తెలిసింది. అంతర్గత జల ప్రవాహం వల్ల బరాజ్ ఫౌండేషన్ కింద మట్టి కొట్టుకుపోకుండా సీకెంట్ పైల్స్ ఏర్పాటు చేస్తారు. ఏడో బ్లాక్ 20వ పిల్లర్ వద్ద సీకెంట్ పైల్స్‌లో వాటిల్లిన లోపం కారణంగా ఫౌండేషన్ కింది నుంచి నీరు ప్రవహించి ఇసుక, మట్టి కోతకు గురైందని, దీని ద్వారా ఖాళీ ఏర్పడి పిల్లర్ కుంగిందని ప్రాథమికంగా గుర్తించారు. 20 పిల్లర్ పునాది కింది బొయ్యారాన్ని సిమెంట్, ఇసుక మిశ్రమంతో నింపడం ద్వారా లీకేజీని అరికట్టవచ్చని అధికారులు వివరిస్తున్నారు.

మరోసారి అధ్యయనం

నిర్మాణ ఏజెన్సీ ఈఆర్టీ, జీపీఆర్ టెస్టులు నిర్వహించగా, ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ సిఫారసులతో మరోసారి బరాజ్‌లోని సాంకేతిక లోపాలపై పలు సంస్థలతో అధ్యయనం చేయించేందుకు నీటిపారుదల శాఖ సిద్ధమవుతున్నది. సీడబ్ల్యూపీఆర్ఎస్ , సీఎస్ఎంఆర్ఎస్, ఎన్జీఆర్ఐ తో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలోనే ఎన్జీఆర్ఐ బృందం రానున్నట్లు సమాచారం.

మొదలైన రక్షణ పనులు..

ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకోసం నీటిపారుదల అధికారులు చర్యలు చేపట్టారు. 20వ పిల్లర్, దానికిరువైపులా ఉన్న పిల్లర్ల గేట్లను ఎత్తాల్సి ఉన్నది. రాఫ్ట్ కింద ఉన్న బొయ్యారాన్ని గ్రౌటింగ్ చేసేందుకు చర్యలు చేపట్టారు. రాఫ్ట్ పైభాగంలో బోర్‌హోల్స్ వేయడం ప్రారంభించారు. బరాజ్ ఎగువ, దిగువన ఉన్న సీసీ బ్లాక్‌లను కూడా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. వానలు పడేలోగా తాత్కాలిక రక్షణ చర్యలు చేయనున్నారు.

ఎన్డీఎస్ఏ సిఫారసుల్లోని పనులపై సమీక్ష

ఎన్డీఎస్ఏ సిఫారసు చేసిన పనుల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీ వేసిన విషయం తెలిసిందే. చైర్మన్ ఈఎన్సీ (జనరల్) అనిల్‌కుమార్, సభ్యులు ఈఎన్సీ (ఓ అండ్ఎం) నాగేందర్‌రావు, సీఈ (సీడీవో), మెంబర్ కన్వీనర్ రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డితో కూడిన కమిటీ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. హైడ్రాలజీ, ప్లానింగ్ ఎక్స్‌పర్ట్, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ శశిధర్‌ను సైతం సమావేశానికి ఆహ్వానించింది. మధ్యంతర సిఫారసుల అమలుపై చర్చించింది. వానకాలం ప్రారంభంలోగా తాత్కాలిక రక్షణ చర్యలు పూర్తిచేయాలని నిర్ణయించింది. సాంకేతిక లోపాలపై అధ్యయనం పూర్తయ్యాక పునరుద్ధరణ చేపట్టాలని అభిప్రాయపడింది. వానకాలం వచ్చేనాటికి చేపట్టాల్సిన పనులను అంశాల వారీగా చర్చించి ఈ మేరకు ఏజెన్సీలకు సూచించింది. పనుల పర్యవేక్షణకు ఈఎన్సీ (జనరల్) అనిల్‌కుమార్ మేడిగడ్డకు సోమవారం వెళ్లనున్నారు.

వారాంతంలో మేడిగడ్డకు ముఖ్యమంత్రి

మేడిగడ్డ బరాజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి వారాంతంలో సందర్శించనున్నట్లు సమాచారం. ఎన్డీఎస్ఏ మధ్యంతర సిఫారసుల అమలుపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఇటీవల ఆయన సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా స్వయంగా వచ్చి పనులను పరిశీలిస్తానని అధికారులతో వెల్లడించారు. వారాంతంలో బరాజ్ పనులను పరిశీలించనున్నట్లు సమాచారం.

'మేడిగడ్డ' టెస్టులకు 2.46 కోట్లు

- లోపాల గుర్తింపుకోసం మంజూరు
- ఎల్‌అండ్‌టీకి ప్రభుత్వం పరీక్ష!
- కుంగిన చోట గ్రౌటింగ్ ఏర్పాట్లు

జయశంకర్ భూపాలపల్లి, మే 25 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్‌లో వివిధ టెస్టుల కోసం ప్రభుత్వం రూ.2.46 కోట్లు మంజూరు చేసింది. కుంగిన ఏడో బ్లాక్‌తో పాటు మిగతా బ్లాకుల్లో ఎలాంటి లోపాలున్నాయి? వానకాలంలో నీటి ప్రవాహం వస్తే తట్టుకుంటాయా?, ఎలాంటి మరమ్మతులు చేయాలి? అనే విషయాలను తేల్చేందుకు ప్రభుత్వం నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే సీడబ్ల్యూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసర్చ్ స్టేషన్) బృందం మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించి వెళ్లింది. జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్ సైంటిస్ట్ జేఎస్ ఎడ్లబడ్కర్, జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్ సైంటిస్ట్ డాక్టర్ ధనుంజయ్‌నాయుడు, నాన్ డిస్ట్రక్టివ్ పరీక్షల నిపుణుడు ప్రకాశ్ పాలె మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించి వెళ్లారు. ఇప్పుడు ఢిల్లీకి చెందిన సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్స్, జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్, బ్లాక్ 7 లో కాంక్రీట్ స్ట్రక్చర్ ఇన్వెస్టిగేషన్ చేయనుంది. సైంటిస్టు హరిదేవ్ ఆధ్వర్యంలో బృందం త్వరలో మేడిగడ్డను పరిశీలించనుంది. ఫీల్డ్ అండ్ లేబొరేటరీ పరీక్షలు, డిజైన్, ప్రిపరేషన్ ఆఫ్ డ్రాయింగ్, ఎస్టిమేట్స్ ఆఫ్ సివిల్‌తోపాటు బరాజ్ మట్టి నమూనాల పరీక్షలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

సంస్థ లోపాలుంటే మొత్తం పనులు ఎల్‌అండ్‌టీతోనే!

ఆదినుంచీ ఎల్‌అండ్‌టీకి, ప్రభుత్వానికి మధ్య మరమ్మతుల విషయంలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. నిధులు మంజూరు చేస్తేనే మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ చెబుతూవస్తున్నది. బరాజ్ కుంగిన సమయంలో మరమ్మతుల బాధ్యత మాదే అని ఎల్‌అండ్‌టీ ప్రకటించి, అనంతరం మాట మార్చింది. దీంతో లోపాల గుర్తింపు పరీక్షలకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తున్నది. అందుకే నిధులు మంజూరు చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. పరీక్షల్లో ఎల్‌అండ్‌టీ నిర్మాణ లోపం బయటపడితే మరమ్మతులు మొత్తం ఆ సంస్థతోనే చేయించేందుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం.

కొనసాగుతున్న మరమ్మతులు

మహాదేవపూర్ : మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ పునాది కింద ఏర్పడ్డ ఖాళీ ప్రదేశాలను సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు బోర్‌హోల్ పనులను శనివారం ప్రారంభించారు. పనులను భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు, డీఈఈ సూర్యప్రకాశ్ పరిశీలించారు. మహారాష్ట్ర వైపు నుంచి ఏడో బ్లాక్ వరకు కాఫర్ డ్యాం నిర్మాణం చేపడుతున్నారు. మొత్తం ఎనిమిది బ్లాక్‌లలో డౌన్‌స్ట్రీమ్ పొడుగున ఉన్న సీసీ బ్లాక్‌లను సరిచేందుకు క్రేన్‌సాయంతో బయటకుతీస్తున్నారు. కుంగిన పియర్ల సమీపంలో బరాజ్ దిగువన ఊటల వల్ల చేరిన నీటిని యంత్రాలతో బయటికి పంపిస్తున్నారు. ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుకను తొలగిస్తున్నారు.

కాళేశ్వరంపై ఇరిగేషన్ ప్రతిపాదనలు పక్కకు!

హైదరాబాద్, మే25 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలను అధ్యయనం చేసేందుకు నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్‌శాఖ చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పక్కనపెట్టినట్టు సమాచారం. ప్రాజెక్టుపై విచారణకు ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయవిచారణ కమిషన్‌ను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురి పేర్లను నిపుణుల కమిటీకి సూచిస్తూ ఇరిగేషన్‌శాఖ ప్రతిపాదనలు చేసింది. ఫీల్డ్ ఎక్స్‌పర్ట్‌గా, కన్వీనర్‌గా విశ్రాంత చీఫ్ ఇంజినీర్ శ్రీకాంత్, సివిల్ (స్ట్రక్చరల్) ఎక్స్‌పర్ట్‌గా జేఎన్టీయూ ఎమిరిటస్ ప్రొఫెసర్, నిట్ వరంగల్ విశ్రాంత ప్రొఫెసర్ సీబీ కామేశ్వర్‌రావు, మెకానికల్ ఎక్స్‌పర్ట్‌గా విశ్రాంత సీఈ సత్యనారాయణ, జియో టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌గా వరంగల్ నిట్ ప్రొఫెసర్ రమణ మూర్తి, హైడ్రాలజీ, ప్లానింగ్ ఎక్స్‌పర్ట్‌గా ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ శశిధర్ పేరును ప్రతిపాదించింది. కమిటీలో ఇరిగేషన్‌శాఖలో గతంలో విధులు నిర్వర్తించిన ఇంజినీర్లను ప్రతిపాదించటం ఏమిటన్న ప్రశ్నలు ఆ శాఖ అధికారులే లేవనెత్తారు.

మేడిగడ్డ బ్రిడ్జిపై నిలిచిన రాకపోకలు

- పురిటినొప్పులతో ఇబ్బందిపడ్డ నిండు గర్భిణి
- దవాఖానకు తీసుకెళ్తుండగా గేటు వద్ద అడ్డుకున్న సెక్యూరిటీ

మహదేవపూర్, మే 25 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్రిడ్జిపై శనివారం వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో ఓ నిండు గర్భిణి విలవిలలాడింది. ఎల్‌టీ సంస్థ మేడిగడ్డ బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేడయంతో మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల ప్రజలు వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. బరాజ్ మెయిన్ గేటు ఎదుట గంటల తరబడి నిరీక్షించారు. మహారాష్ట్రలోని పోచంపల్లి గ్రామానికి చెందిన నిండు గర్భిణి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు బరాజ్ గుండా దవాఖానకు వెళ్తుండగా, ఎనిమిదో బ్లాక్ మెయిన్ గేటు వద్ద ఎల్‌టీ సంస్థ సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఎంత మొరపెట్టుకున్నా కనికరించలేదు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు గేటు ముందు ఆందోళనకు దిగారు. దీంతో ఎల్‌టీ సంస్థ ప్రతినిధులు స్పందించి గేట్లను తెరిచారు. ద్విచక్రవాహన దారులు, పాదచారులు బ్రిడ్జిపై నుంచి వెళ్లేందుకు అనుమతినిచ్చారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్ మెయిన్ గేటు మూసి ఉండటంతో ఆందోళన చేస్తున్న స్థానికులు

తప్పుల తడకగా ఇంటర్ మూల్యాంకనం

- మెరిట్ విద్యార్థులకు అన్యాయం
- ఫస్టియర్ టాపర్లకు సెకండియర్‌లో తక్కువ మార్కులు
- రీ వెరిఫికేషన్‌లోనూ అదే ధోరణి
- విద్యార్థుల జీవితాలతో ఆటలు
- ఇంటర్‌బోర్డును ఆశ్రయిస్తున్న విద్యార్థులు

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): ఇంటర్ విద్యార్థుల సమాధానాలు రాసినా మార్కులేయకుండా వారి టాలెంట్‌ను కొందరు అధ్యాపకులు తొక్కిపెడుతున్నారు. ఇటీవలి ఇంటర్ మూల్యాంకనంలో ఓ విద్యార్థికి 20 మార్కులు తక్కువేశారు. మరో విద్యార్థికి మొదట తక్కువ మార్కులేసి, ఆ తర్వాత మరో రెండు మార్కులు అదనంగా కలిపారు. ఇలాంటివి కోకొల్లలు. ఇంటర్ మూల్యాంకనం తప్పుల తడకను తలపిస్తున్నది. అధ్యాపకుల నిర్లక్ష్యం.. బోర్డు అధికారుల నిర్లిప్తతతో విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతున్నది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. 70 మందికి పైగా విద్యార్థులకు ఈ సారి రీవెరిఫికేషన్‌లో మార్కులు పెరిగాయంటే తప్పిదాలు జరిగిందనేందుకు ఇదే నిదర్శనం. దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేస్తున్నారు. ఈ రీ వెరిఫికేషన్‌ను కూడా సక్రమంగా చేయడంలేదన్న ఆరోపణలోస్తున్నాయి.

- ఎలక్ట్రికల్ టెక్నిషన్ వొకేషనల్ కోర్సు విద్యార్థి తుపాకుల శ్యాంసుందర్ డొమెస్టిక్ అప్లయినెన్స్ అండ్ రీ వైండింగ్ సబ్జెక్టు పేపర్ రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకొన్నాడు. మొత్తం 50 మార్కులకు ముందు 42 మార్కులేయగా, రీ వెరిఫికేషన్ తర్వాత 44 మార్కులేశారు. అంటే రెండు మార్కులు పెరిగాయి.
- ఓ విద్యార్థికి తొలుత 21 మార్కులు రాగా, తర్వాత రీ వెరిఫికేషన్‌లో 91 మార్కులొచ్చినట్టుగా తెలిసింది.
- సంహితకు కామర్స్‌లో 97 మార్కులొచ్చే అవకాశం ఉండగా, కేవలం 77 మార్కులేశారు. రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేస్తే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మళ్లీ 77 మార్కులే వేశారు. మార్కులను దిద్దినట్టుగా పేపర్‌పై స్పష్టంగా కనిపిస్తున్నది. ఇలా చేయడం క్రిమినల్ చర్యతో సమానం.
- ఫస్టియర్‌లో 100కు 99, 98 మార్కులొచ్చిన విద్యార్థులకు సెకండియర్‌లో 10–20 మార్కులు తక్కువేశారు.
- మరో విద్యార్థి ఇంటర్ ఫిస్టయర్‌లో రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంకును సాధించారు. కానీ సెకండియర్‌లో 10 మార్కులు తగ్గాయి. రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసినా ఫలితం లేకుండా పోయింది.

అధ్యాపకుల తప్పిదాలేనా?

ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అధ్యాపకుల తప్పిదం కారణంగానే మార్కుల్లో తేడాలొస్తున్నాయన్న విమర్శలున్నాయి. పేపర్లు అధికంగా ఇవ్వడం వల్లే జరిగి ఉంటుందన్న వాదనలున్నాయి. కొన్ని కాలేజీల యాజమాన్యాలు స్టడీ అవర్స్ తీసుకునే వారిని, ట్యూటర్లను మూల్యాంకనానికి పంపిస్తాయి. ఇక వారికి మూల్యాంకనంపై సరైన అవగాహన ఉండకపోవడంతో పలు తప్పిదాలకు ఆస్కారం ఏర్పడుతున్నది.

రీ వెరిఫికేషన్‌కు 48వేల అప్లికేషన్లు

ఈ ఏడాది ఇ